ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 12, అక్టోబర్ 2024 16 పేజీలు


2వ పేజీలో...

అధర్మంపై ధర్మం సాధించిన

# విజయం

## నేడు విజయదశమి పర్వదినం

ఖమ్మం కల్చరల్,అక్టోబర్11 ప్రభాతవార్త:

అసత్యంపై సత్యం సాధించిన విజయం,...ఆధర్మంపై ధర్మం సాధించిన విజయం.. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారు. దసరా హిందువుల

విద్యా, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు..

# ప్రభుత్వం కృషి

**మానవ వనరుల సృష్టికి ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు**



**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ళకు కూడా పక్కాభవనాలు**

**శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

మధిర/బోనకల్ అక్టోబర్ 11, ప్రభాతవార్త :

ప్రపంచ స్థాయిలో పోటీపడే మానవ వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఆలోచనతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం

2వ పేజీలో...






16వ పేజీలో...

అంతర్జాతీయ ప్రమాణాలతో

## విద్యార్థులకు బోధన

**ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**


8వ పేజీలో...

## వర్షపు నీరు నిల్వకుండా రోడ్డు, డ్రైన్‌ల నిర్మాణ పనులు చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన**






# అధర్మంపై ధర్మం సాధించిన విజయం

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవి నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలసి దసరా అంటారు.ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధ్యాన్యత ఇచ్చే పండుగా ఈ పండుగాను నవరాత్రి ,శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతీదేవికి, తరువాతి మూడు రోజులు లక్ష్మీదేవికి, తరువాతి మూడురోజులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యంగా శాక్తేయులు దీని ఆచరిస్తారు.బొమ్మల కొలువు పెట్టడం ఆనవాయితీ. ఆలయాలలో అమ్మ వారికి ఒక్కో రోజు ఒక్కో అలంకరం చేస్తారు.పదవ రోజు పార్వేటు ను ఘనంగా నిర్వహిస్తారు.దసరా పండుగాను విజయదశమి నాడు జరుపుతారు. తెలుగు ప్రజలు దసరాను పది రోజులు జరుపుతారు. ముందు నవరాత్రులు దుర్గా పూజలు చేస్తారు.తెలంగాణలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు.విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వానవాసం వెళ్ళుతూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు .ఈ సందర్భంగా రావణ వధ,జమ్మి ఆకుల పూజ చేయడం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకున్నారు ,అదే విజయ దశమి.శమీచెట్టు కు పూజ దసరా రోజు విశేషంగా జమ్మి చెట్టును పూజించడం లక్ష్మి ప్రదమని పురాణాలు చెబుతున్నాయి.శమీ వృక్షం సువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రం చెబుతుంది.విజయదశమి రోజున పూజలు అందుకున్న జమ్మి చెట్టు ఆకులను ఇంటిలోని పూజల స్థలంలో ధనస్థలం ,నగదు పెట్టల్లో ఉంచుతారు.పరమ శివునికి ,జగన్మాత దుర్గా దేవికి ,సిద్ది ప్రదాత వినాయకునికి శమీ పత్రి సమర్పించే ఆచారం అనాదిగా వస్తుంది.పూర్వం జమ్మి చెట్టు కాడల రాపిడి ద్వారా సృష్టించిన అగ్నితోనే యజ్ఞ యాగాదుల క్రతువులు నిర్వహించే వారు .ఇవాల్టికి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శమీ వృక్షంలో అగ్ని ఉంటుందనే విశ్వాసం ఏర్పాడింది.శమీ అంటే పాపాల్ని నశింపజేస్తుందని భక్తుల నమ్మకం.

# రాష్ట్రంలో విద్య వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం కృషి





(మొదటి పేజీ తరువాయి..)

పనులకు భూమి పూజ చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, సమాజాన్ని కులాలు, మతాలకు అతీతంగా ఉమ్మడి కుటుంబంగా ముందుకు తీసుకువెళ్లాలనే కాంగ్రెస్ మూల సిద్ధాంతమన్నారు. ఆ ఆలోచనలు అనుభవంతోనే ఈ పాఠశాలల నిర్మాణానికి రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాప్రభుత్వం ఆలోచన చేశామన్నారు. ప్రజాస్వామ్య తెలంగాణలో సమ సమాజం లక్ష్యాలకు అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు విధానాలు రూపొందిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వస్తే ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎత్తివేస్తారన్న భావనలో కొందరు ఉన్నారని ఆలోచన సరైంది కాదన్నారు. ఎప్పటిలాగే అవి కొనసాగుతాయని, వాటికి శాశ్వత భవనాలు నిర్మిస్తామన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను ప్రస్తావిస్తూ నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాని, నేను ఎదుర్కొన్న చిన్న ఇబ్బంది కూడా మరొకరు ఎదుర్కోవద్దన్న ఆలోచనతో ప్రతి చిన్న విషయాన్ని గమనంలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నమూనాలను రూపొందించామని భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి తల్లి కోరికను మనసులో నేను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ డిజైన్లు రూపొందించాం మంత్రి మండలిలో చర్చించి కార్యాచరణ రూపొందించామని వివరించారు. ప్రభుత్వం పాఠశాలలో కరెంటు, నీళ్ల వంటి ప్రాథమిక సమస్యలు తీర్చేందుకు రూ.1100 కోట్లు కేటాయించి ఆ పనుల బాధ్యతలు ద్వారా సంఘాలకు అప్పగించా మన్నారు. విద్యా సంస్థలు కరెంటు బిల్లు కట్టాల్సిన పని లేకుండా ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించామన్నారు. పదేళ్లుగా పదోన్నతులకు నోచేకోని 21,419 ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి నమ్మకాన్ని సృష్టించామని. 34,706 మంది ఉపాధ్యాయులను పారదర్శకంగా బదిలీ చేసి సుదీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించామని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఆలోచన ప్రకటించగానే అంతా ఆశ్చర్యపోయారని, ఒక ఏడాదిలోనే ఐదువేల కోట్లు ఖర్చు చేస్తాం అంటే సాధ్యం అయ్యే పనేనా అంటూ నవ్వుకున్నారని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్లో ఈ రంగానికి కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమే అన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో చేసే పని మంచిదైతే సాధ్యం కానిది లేదని రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిరూపించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 30 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు భూమి పూజ చేశామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి షాద్‌నగర్‌లో, డిప్యూటీ సీఎంగా తాను గోవిందాపురంలో, రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో ఏకకాలంలో భూమి పూజలు చేశారన్నారు. ఏడాది మొత్తంగా శంకుస్థాపనలు చేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలో అనేక సమసమ్యలకు పరిష్కారం, అసమానతలు లేని సమాజ నిర్మాణానికి విద్య ప్రధానమని, అందుకే కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే రీతిలో సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామన్నారు. స్థల సేకరణ, వాతావరణం, అన్ని అంశాలను సాంకేతిక పద్ధతుల్లో అధ్యయనం చేసి డిజైన్లు రూపొందించిన తర్వాతే భూమి పూజలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పదేళ్ళ పాలన సాగించిన పార్టీ ఇతర ప్రతిపక్షాల ఉడత ఊపుల విమర్శలకు అభివృద్ధి కార్యక్రమాలు ఆపమని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందని, జవాబుదారీ తనంతో పారదర్శకతతో కూడిన పాలనను అందించేందుకు కృషి చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సభా కార్యక్రమంలో వేదిక మీదికి సిపిఐ , సిపిఎం, టిఆర్ఎస్ పార్టీల నాయకులను భట్టి విక్రమార్క ఆహ్వానించి వారితో మాట్లాడించడం, రాజకీయాలు ఎన్నికల వరకేనని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిపక్షాల తమ అమూల్యమైన సూచనలను చేయాలని కోరడం జరిగింది. ఈ విధానం ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త ఒరవడికి నాంది పలికేలా ఉన్నదని ఆయా పార్టీల నాయకులు పేర్కొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, సిపిఎం రాష్ట్ర బాధ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ముత్తారపు వెంకటిలతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

## జాతీయ తపాలా వారోత్సవాలు

**నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం పోస్టాఫీసులో శుక్రవారం జాతీయ తపాలా వారోత్సవాలను నిర్వహించారు. వ్యక్తిగత స్వశక్తికరణ్ దివస్ పాటించారు. ఈ సందర్భంగా డాక్ చౌపాల్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న పథకాలు, సేవలు, చిన్నమొత్తాల పథకాలు, ఖాతాల ఓపెనింగ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్టుమాస్టర్ భానుశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అహ్మద్‌షరీఫ్, దున్న వీరబాబు, శరత్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సమస్యల పరిష్కారానికి పోరాటం

**నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:**



పేదల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధనకు ఉద్యమించే పార్టీ సీపీయం అని, ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురం గ్రామంలో జరిగిన గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా చేసిన ఘనత సీపీయంకు దక్కుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను, కార్మిక చట్టాలను వెనక్కు తీసుకునేలా చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నూతన గ్రామశాఖ కార్యదర్శిగా అనీఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ముత్యాలు, వీరాంజనేయులు, కొర్లట్ల శ్రీనివాస్, మల్లెల వెంకన్న, జాన్‌బాబు, సైదాహుస్సేన్, వెంకటాచారి, ఖసీంసాహెబ్, ఉపేంద్రచారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ముందు రైతుల నిరసన

**నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:**

విద్యుత్ సరఫరా జరగకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు శుక్రవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలిపారు. సిరిపురం నుంచి నడిగూడెం గిల్లెరకుంట లైన్ దాక ఐదు రోజులుగా నీటి సరఫరా జరగడం లేదని, దీంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లైన్‌లో సమస్య ఏర్పడడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో చేతికి వచ్చే పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నలింగయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, నర్సింహారెడ్డి, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన దేవి శరన్నవరాత్రి వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:**

గత తొమ్మిదిరోజులుగా వివిధ అవతారాలతో అలరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు శుక్రవారంలో ముగిసాయి పట్టణంలోని కోదండ రామాలయంలో వేంచేసియునన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో వేంచేసియున్న సరస్వతిదేవి ఆలయంలో నయా నగర్‌లో భవానీ నగర్‌లో శ్రీమన్నారాయణ కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాల వద్ద గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అభిషేకాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

# టేకులపల్లిలో జోరుగా గుట్కా వ్యాపారం...పట్టించుకోని అధికారులు

టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 11: టేకులపల్లి మండలంలో నిషేధిత గుట్కా ప్యాకెట్ల వ్యాపారం గుట్టుగా సాగుతున్నది. వీటి అమ్మకాలు నిషేధం ఉన్నప్పటికీ అమలు కావడంలేదు. టేకులపల్లి మండలంలో గుట్కా ప్యాకెట్లు యథేచ్ఛగా దొరుగుకుతున్నాయి. గుట్కా వ్యసనానికి యువత బలవుతున్నది. కూలీ పనులు చేసుకునేవారు, కార్మికులు వీటి బారిన పడుతున్నారు. గుట్కా ప్యాకెట్లను అక్రమవ్యాపారస్తులు గుట్కాలు కిరాణాషాపుల్లో, సూపర్ మార్కెట్, ఇళ్లలో రహస్యంగా ఉంచి గుట్కా ప్రియులకు విక్రయిస్తున్నారు.కొందరు వ్యాపారులు వీటిలో లాభాన్ని చూసి వ్యాపారన్ని కొనసాగిస్తున్నారని సమాచారం. వీటిని నమలడం వలన నోటి క్యాన్సర్, లివర్ సంబంధించిన వ్యాధులు తలెత్తుతాయని వైదులు హెచ్చరిస్తున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో నుంచి చూట్టు గ్రామాల్లోనికి జోరుగా గుట్కా వ్యాపారం సాగుతుంది. టేకులపల్లి మండల కేంద్రంలో సూపర్‌మార్కెట్, ఒక కిరణాషాపులో దాదులు చేసినప్పటికి అడపదడప కేసులు పెట్టి వదిలేస్తున్నారని ఆరోపణలున్నాయి. కొందరు దొరికినప్పటికి ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవడంతో వదిలిపెడుతున్నట్లు విమర్శలు వినపడుతున్నాయి. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ప్రజల అలవాటును అసరాగా చేసుకొని ధరలను నాలుగింతలుగా అధికంగా చేసి అందినకాడికి దండుకుంటున్నారు. మండలంలో జోరుగా గుట్కా వ్యాపారం సాగుతున్న అధికారులు పట్టించుకోవట్లేదని విమర్శలు ఉన్నాయి. పోలీసులు ఉన్నస్థాయి అధికారులు దీనిపై నిఘా పెంచి ఇప్పటికైనా గుట్కా విక్రయాలను అరికట్టేందుకు సంభందిత శాఖ అధికారులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ మెంబర్ అరెస్టు

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ బీకే ఎఎస్ఆర్ డివిజన్ ఏరియా కమిటీ మెంబర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని మాట్లాడుతూ... శుక్రవారం ఉదయం 7.30 గంటలకు చర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని పూసుగుప్ప చర్ల మార్గమధ్యంలో సాధారణ తనిఖీల్లో భాగంగా చర్ల పోలీసులు విధులు నిర్వహిస్తుండగా పోలీసు వారిని చూఉసి ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా నిషేదిత మావోయిస్టు పార్టీ బీకే ఏఎస్ఆర్ డివిజన్లో ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న మడకం కోసయ్య అలియాస్ సుక్రాం (కొండవాయి గ్రామం, చర్ల మండలం)గా తేలింది. ఇతని వద్ద 5 కేజీల బరువు ఉన్నఒక ల్యాండ్‌మైన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. చర్ల పోలీసులతో8 పాటు 81 బెటాలియన్, 141 బెటాలియన్ సీ కంపెనీ వారు కలిపి ఇతన్ని అరెస్టు చేశారు. మడకం కోశయ్య నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా 2018లో చేరాడు. అప్పటి చర్ల మిలీషియా కమాండర్ అయిన సోడి జోగయ్య సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరాడు. చర్ల మిలీషియాలో ఒక సంవత్సరం పనిచేసిన తర్వాత 2019లో చర్ల ప్లాటూన్ సభ్యుడిగా చేరాడు. తర్వాత టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయ్యాడు. అప్పన్ నారాయణ, రమేష్‌కు గార్డుగా 2022 మే నెల వరకు పనిచేశాడు., అనంతరం 2024లో ఏసీఎంగా ప్రమోషన్ పొందాడు. ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా దామోదర్, ఆజాద్, చంద్రన్నల ఆదేశాల మేరకు భద్రతా బలగాలపై ప్రతీకారం తీర్చుకోవాలనే దురుద్దేశంతో చర్ల పూసుగుప్ప మార్గమధ్యంలోని లెనిన్ కాలనీ శివారులో ఉన్న కల్వర్టుకు ల్యాండ్‌మైన్‌ను అమర్చుదామని వస్తుండగా పోలీసులు వెంబడించి ఇతన్ని అరెస్టు చేయడం జరిగింది. మరొక ఇద్దరు నింధితులు పారిపోయారు. పట్టుబడిన నింధితుడు దాదాపు 50కి పైగా హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నాడు. ఇతనిపై నాలుగు లక్షల రివార్డు ఉందన్నారు.

# నేరాలు-దారుణాలు

## బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలి:సిపిఎం



ముదిగొండ అక్టోబర్ 11, ప్రభాతవార్త : బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలని మతోన్మాద బీజేపీ కి ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడే సత్తా కమ్యూనిస్టులకు ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో యండ్రపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన మండల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోని వచ్చిన బీజేపీ తన మిత్రులను తృప్తి పరుచుట కొరకు ఇతర రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. ప్రజల మధ్య అంతరాలు పెంచి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కార్పొరేట్లకు తాయిలాలు ఇస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారాన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న అమ్మపేటలో జరిగే మండల 18వ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు టియస్. కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, ఇ.నాగేశ్వరరావు, కొల్లేటి ఉపేందర్, కందిమల్ల తిరుపతి, మరికంటి వెంకన్న, అంజయ్య, రాంబాబు, రాయల శ్రీనివాసరావు, మందరపు పద్మావతి, పయ్యావుల ప్రభావతి, కోలేటి అరుణ, కోలేటి ఉపేందర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు చీరలు పంపిణీ

కారేపల్లి,అక్టోబర్ 11, ప్రభాతవార్త : దసరా పండుగ సందర్భంగా కారేపల్లిలో నిరుపేద కుటుంబాలకు చీరలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు గౌసుద్దీన్ పంపిణీ చేశారు. దసరా పండుగ సందర్భంగా 50కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ... పేద కుటుంబాలకు సహాయం చేయాలనే సంకల్పంతో తన వంతు చీరలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# ముదిగొండలో లేడీ డాన్ కిడ్నాప్ దందా

- లక్ష రూపాయలు ఇస్తేనే వదిలేస్తాం
- కిడ్నాప్ ముఠాను చేదించిన పోలీసులు
- పోలీస్ వాహన తనిఖీల్లో గుట్టురట్టు
- సీఐ వద్దే మురళి కీలక దర్యాప్తు



ముదిగొండ అక్టోబర్ 11, ప్రభాతవార్త : డబ్బుకోసం కిడ్నాప్‌లకు పాల్పడుతున్న మహిళ నాయకత్వంలోని ముఠాను ఖమ్మం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ మహిళ ముఠాను నిర్వహిస్తూ కిడ్నాప్‌లకు పాల్పడుతుండడం గమనార్హం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ముదిగొండ పోలీసులు వివరించారు. పోలీసుల కథనం ప్రకారం ముదిగొండ మండలం గంధసిరికి చెందిన పస్తం ఏసురాజు అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన పస్తం రామరాజు అలియాస్ చిన్న గురుజీకి మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజును ఎలాగైనా సరే మనుషులను పెట్టి బెదిరించి, కిడ్నాప్ చేయించి అతని దగ్గర నుండి డబ్బు వసూలు చేయాలని పస్తం రామరాజు భావించాడు. ఇందులో భాగంగా తనకు పరిచయం ఉన్న వెంకటగిరికి చెందిన దగ్గుపాటి రమాదేవిని సంప్రదించి ఆమెకు అడ్వాన్సుగా రూ.50వేల నగదు ఇచ్చాడు. రమాదేవి తన అనుచరులైన కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేష్‌లకు విషయం చెప్పగా, వారు వసికర్ల సాయికృష్ణ, కమతం వినీత్‌లను మాట్లాడుకున్నారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి పలిమెల ప్రవీణ్ అనే కార్ డ్రైవర్‌ను కార్ తీసుకురమ్మని చెప్పి కురుర్చుకున్నారు. కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేష్‌లకు అడ్వాన్స్‌గా రూ 50వేలు ఇచ్చి పని కాగానే అడిగినంత డబ్బు ఇస్తానని రామరాజు చెప్పాడు. పథకం ప్రకారం ఏసురాజు కదలికలు చెప్పడానికి గంధం అంజయ్య అనే వ్యక్తి ని ఏర్పాటుచేసుకున్నాడు. ఈ మేరకు గత నెల 25వ తేదీన ఉదయం గంధసిరిలో కుల పంచాయితీ ఉండగా, దానికి పస్తం ఏసురాజు కూడా వచ్చాడు. ఆదేరోజు రాత్రి 7 గంటల సమయంలో ఏసురాజు, అంజయ్యలతో పాటు ఇంకా కొంత మంది కలిసి కమలాపురం వెళ్లి టిఫిన్ చేసి తిరిగి కారులో గంధసిరి వస్తుండగా, పస్తం రామరాజుముందుగానే ఏర్పాటు చేసుకున్న కిరాయి గుండాలు కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేష్, వసికర్ల సాయికృష్ణ, కమతం వినీత్, పలిమెల ప్రవీణ్‌లు కలిసి రాత్రి 8 గంటల సమయంలో మావృత్యమ్మగుడి దగ్గర కారు ఆపుతుండగా, వెనకాలే కారులో వస్తున్న వ్యక్తులు, వారి కారును అడ్డం పెట్టి పస్తం ఏసురాజును బలవంతంగా కారులో ఎక్కించుకొని అతడిని కొట్టుకుంటూ ఖమ్మం కొత్త బస్టాండ్ వద్దకు తీసుకువెళ్లారు. తమకు లక్ష రూపాయలు ఇస్తేనే వదిలి పెడతామని, లేదంటే చంపేస్తామని బెదిరించగా, పస్తం ఏసురాజు భయపడి తన ఫోన్ నుండి కంచర్ల నాగేశ్వరరావు ఫోన్‌కు రూ.60వేలు ఫోన్ పే ద్వారా పంపించి రెండురోజుల తరువాత మిగతా డబ్బులు పంపిస్తానని చెప్పగా, అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పస్తం ఏసురాజును బస్టాండ్‌లో వదిలేసి వెళ్లిపోయారు.కిడ్నాప్ పూర్తయిన తరువాత రామరాజు రమాదేవికి రూ.50 వేలు పంపించాడు. మళ్ళీ వీళ్ళంతా కలిసి ఏసురాజును బెదిరించగా, రెండు దఫాలుగా రూ.16,500 మొత్తాన్ని ఫోన్ పే ద్వారా పంపించాడు అయితే తనను కిడ్నాప్ చేసిన ముఠా ఏదైనా చేస్తారని భయపడి బాధితుడు ఫిర్యాదు చేయలేకపోయాడు. ఎట్ట కేలకు బాధితుడు పస్తం ఏసురాజు జరిగిన సంఘటన గురించి ఈ నెల 8వ తేదీన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసిన ముదిగొండ పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. రెండు పోలీస్ బృందాలను రంగంలోకి దింపి నిందితుల కోసం వెదుకుతుండగా, గురువారం కిడ్నాప్ ముఠా సభ్యులందరూ కలిసి విజయవాడ వైపు మూడు కార్లలో వెడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో సువర్ణాపురం నుండి కార్లు హైవే రోడ్ ఎక్కే దగ్గర పోలీసులు వాహానాల తనిఖీ చేస్తున్నారు. పోలీసుల తనిఖీలను పసిగట్టిన పస్తం రామరాజు, దగ్గుపాటి రమాదేవి, కంచర్ల నాగేశ్వరరావు, దాసరి రమేష్, వసికర్ల సాయికృష్ణ, కమతం వినీత్, పలిమెల ప్రవీణ్, గంధం అంజయ్య అనే ఎనిమిది మంది ముఠా సభ్యులు కార్లలో పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 10 సెల్‌ఫోన్స్, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠా గతంలో కూడా తొర్రూర్ ఏరియాలో ఇటువంటి నేరాలు చేసినట్లు ముదిగొండ సీఐ మురళి చెప్పారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన యస్ఐ జి.నరేష్, ట్రైనీ యస్ఐ రోహిత్, సిబ్బంది సీఐ మురళి అభినందించారు.




## కమనీయం ... రమణీయం ... రామయ్య్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వీరలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

### -నేడు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా ... శుక్రవారం వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని వీరలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా వీరలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శుక్రవారం నిజరూపాలంకరణలో అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల కన్నులవిందుగా దర్శించుకుని కోరికలను తీర్చమని వేడుకున్నారు. అదేవిధంగా మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులను దీవించిన అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు కన్నులవిందుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు శుక్రవారం మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యాన్నదానం జరపడం విశేషం. కావున శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర కాలనీ భద్రాచలంలో వేంచేసి ఉన్న శ్రీఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో గల శ్రీఉమా దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీమహిషాసురమర్ధిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారి మండపం వద్ద అన్నదానం

భద్రాచలంటౌన్, అక్టోబర్11,ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలోని శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ భగవాన్‌దాస్ కాలనీలో శ్రీదేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాదేవి మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజా కార్యక్రమాలను చేపట్టారు. అన్నదానానికి ముందు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజల్లో పాల్గొని దుర్గాదేవి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మండప గౌరవ అధ్యక్షుడు గాదె మాధవరెడ్డి ప్రారంభించారు. అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతరామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి 8వ రోజు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



హిందువుల ముఖ్యమైన పండుగ, ఆశ్వయుజ శుద్ధ ప్యాడమి నుంచి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి (దసరా)ను భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఆదివాసీ గిరిజనులుక విద్యార్థిని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం భక్తి శ్రద్ధలో నియమ నిష్టలతో ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ దసరా అని, తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవిని వివిధ రకాల శక్తి రూపాయలతో అలంకరణ చేసి పూజలు చేస్తారని, పదవ రోజు కుటుంబం అంతా కలిసి ఆనందంగా దసరా పండుగ జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ పల్లెల్లోని పెద్దలు చెప్పిన చరిత్ర ప్రకారం రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాక, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజు అని, జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంతో దసరా పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు. ఆదివాసీ మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉండే గిరిజన కుటుంబాలు చాలా ఘనంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని, అలాగే గిరిజనులందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ, మరి ఒకసారి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవర్తా :



బూర్గం పహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవీ 19వ సంవత్సరం దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీకనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ కాంట్రాక్టర్, సంఖ సేవకుడు పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఊరేగింపులో పాల్గొనే స్త్రీలకు సుమారు 68 మందికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలను పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు, 7 గంటల నుంచి 10 గంటల వరకు అమ్మవారికి పడిపూజలో పాల్గొన్న భక్తులందరికి వీరాంజనేయులు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పాకాల దుర్గాప్రసాద్ దంపతులను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, అధ్యక్ష, క్యాదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, సిలువేరు వీరాంజనేయులు, గోపి, కిషోర్‌బాబు, మహిళా భక్తులు, దంపతులకు చిరుసత్కారం చేసి జ్ఞాపికను అందజేశారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి ఆలయంలో పుణ్యతిథి మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో శనివారం శ్రీశిరిడి సాయిబాబా వారి పుణ్యతిథి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహసిస్తున్నట్లు సాయిబాబా వారు మహాసమాధి చెందిన రోజున పుణ్యతిథి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం శ్రీదత్తశేషసాయిబాబా వారికి విశేష అర్చనలు నిర్వహిస్తున్నట్లు, ఉదయం 5 గంటలకు కాగడ హారతి, బాబా వారికి అభిషేకం, పుష్కాలతో బాబా వారి సమాధి అలంకరణ, సామూహిక అష్టోత్తర శతనామార్చన, మధ్యాహ్న హారతి, అన్నప్రసాద కార్యక్రమం, సంధ్యాహారతి, పవళింపు హారతి, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ మహోత్సవానికి అనేకమంది భక్తులు విచ్చేసి సాయిబాబా వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు సమిష్టిగా శ్రమించాలి

**- తెలంగాణకు తలమానికమైన సంస్థను అభివృద్ధి వైపు నడిపిద్దాం - కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ పురోగాబివృద్ధి, ఉజ్వల భవిష్యత్తుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూగర్భ గనులు, ఉపరితల గనులు, అనుబంధ విభాగాల్లో శుక్రవారం నిర్వహించిన ఉజ్వల సింగరేణి.. కార్మికుల పాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు మాత్రమే పరిమితమై తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి వైపు



నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని, కార్మికుల కష్టార్జితాన్ని అప్పనంగా దోచుకొని తమ ఖజానాను నింపుకుందని, సీఎస్ఆర్ నిధులు కోల్‌బెల్టు ప్రాంతాల అభివృద్ధి కోసం కాకుండా మంత్రుల నియోజకవర్గాలకు మళ్లించుకొని అన్యాయం చేశారని, మితిమీరిన రాజకీయ జోక్యంతో సంస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రస్తుత ప్రఫభుత్వం వ్యవహరించాలని సూచించారు. ఒక పూట భోజనం, ఒక స్వీట్ బాక్సుతో కార్మికులు, ఉద్యోగులు సంతృప్తి చెందరని, వారి సంక్షేమం



కోసం కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి,చ ఉత్పాదకతపైనే దృష్టి పెడితే సరిపోదని, కార్మికులు, కార్మిక కుటుంబాలకు, కార్మిక వాడలకు కావాల్సిన సదుపాయాలు, చట్టపరమైన హక్కులు కల్పించి ఆరోగ్యవంతమైన అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, రాజ్‌కుమార్, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, ఎస్‌వీ రమణమూర్తి, గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, రాములు, క్రిష్టోఫర్, మధుకృష్ణ, రాము పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలన్నారు. దసరా సందర్భంగా జమ్మి పూజలు జరిగే ప్రాంతాల్లో మున్సిపల్, పంచాయతీ శాఖలు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గాట్లు, బస్తీ, గ్రామ సెంట్లలో ఏర్పాట్ల పట్ల మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులను, నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీలను ఆయన అభినందించారు.

## రతన్‌టాటా మృతిపై మైనార్టీ నాయకుడు సంతాపం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



దేశంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తల్లో ఒకరైన రతన్‌టాటా మృతిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు నయీం ఖురేషి సంతాపం వ్యక్తం చేశారు. వ్యాపారులకు దర్శనీకుడు, ఎందరో వ్యాపారులకు గురువు ధనవంతుల జాబితాలో పేరు లేకపోయినా మంచితనంలో అపరకుబేరుడని, సామాన్యుడి కోసం ఆలోచించిన కోటీశ్వరుడు రతన్ టాటా అన్నారు. ఎక్కువ అతని నాయకత్వంలో టాటా గ్రూప్ భారతదేశంలోని ప్రత్యేకంగా నిలిచిందని, రతన్ టాటా గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిషాసుర మర్ధని దేవిగా అమ్మవారు

*రుద్రంపూర్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్ధని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. జేవీఆర్‌వోసీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.,

## మండల వాసికి దక్కిన ఎంబీబీఎస్ సీటు



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మండలంలోని కారుకొండ పంచాయతీ గౌండ్ల రామవరంకు చెందిన మాచర్ల సాద్విక్‌కు ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. లక్ష్మీదేవిపల్లిలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో సాద్విక్ ఇంటర్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా సీటు సాధించిన సాద్విక్‌ను విద్యాసంస్థల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు .

## హెడ్డాఫీస్‌లో ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్రపై అవగాహన

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*





సింగరేణి సంస్థ స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్తు ప్రణాళికలు వంటివి ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనే అన్ని ఏరియాల్లో ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అవగాహన కల్పించే కార్యక్రమాల్లో శుక్రవారం సింగరేణి హెడ్డాఫీస్‌లో అవగాహన కార్యక్రమం, అనంతరం విందు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొన్నారు. వారికి డైరెక్టర్లు సత్యనారాయణ రావు, వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... దక్షిన భారతదేశంకి వెలుగులు కురిపించిన సంస్థగా సింగరేణికి వంద సంవత్సరాలకు పైగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, అలాంటి సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా అదే విధంగా ఎక్కువగా మంచి కార్మికులు ఉండేలా సంస్థని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాల్లోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలని అన్నారు., జీఎం ఎంఎస్ సురేష్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ నుంచి రాజ్‌కుమార్, త్యాగరాజన్, శేషయ్య, సీఎంవోఏఐ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, జీఎంలు ఫిట్జరాల్డ్ జేసురత్నం, సుబ్బారావు, ఎం. సుబ్బారావు, కవితా నాయుడు, మనోహర్, సామ్యూల్ సుధాకర్‌లు పాల్గొన్నారు.,

## గీత కార్మికులు రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తోందని, ప్రతీ కార్మికుడు కిట్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణ పూర్తి చేసుకున్న



లబ్దిదారులకు మంజూరైన రూ.3.5 లక్షల విలువ చేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సొసైటీలను అప్పుటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సైజ్ శాఖ నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందని అన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల బీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారనర్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను మంజూరు చేయాలని ఎక్సైజ్ శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిరా, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య,నర్సింహారావు,లగడపాటిరమేష్ పాల్గొన్నారు.

## తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని చాతకొండ సాటివారిగూడెం, లోతువాగు, చాతకొండ బ్రాంచ్ పోస్టాఫీస్‌ల పరిధిలోని గ్రామ న రపజలకు సమావేశాలు నిర్వహించారు. పోస్టాఫీస్‌లలో ఎన్నో పథకాలతో పాటుగా బీమాకు సంబంధించిన ఎన్నో పాలసీలు ఉన్నాయని, అన్ని ప్రజానీకం వాటి గురించి పూర్తిగా అవగాహన చేసుకొని మీ సొమ్ముకు పోస్టాఫీస్‌లో పొదుపు చేసుకోవడం ద్వారా భద్రతతో పాటు ఆకర్షణీయమైన వడ్డీ రేటు పొందవచ్చని అన్నారు. పోస్టాఫీస్‌లో ఆర్‌డీ, ఎస్‌బీ, ఎస్ఎస్ఏ, పీపీఎఫ్, కేవీపీ టీడీ, ఎస్‌సీఎస్ఎస్, ఎన్ఎస్‌సీ లాంటి ఎన్నో పొదుపు పథకాలు, ఆర్‌పీఎల్‌టీ, పీఎల్‌టీ లాంటి బీమా పథకాలు ఉన్నాయని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్ సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, రామవరం సబ్ ఆఫీస్ పరిధిలోని పనిచేసే జీడీఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.,

# క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొచ్చర్ల

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన కొచ్చర్ల జోసెఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు., కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన సమితి జిల్లా సమావేశంలో జోసెఫ్‌ను ఎన్నుకున్నారు. నియామకపత్రాన్ని క్రైసవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ జున్ను జెర్మియా చేతుల మీదుగా జోసెఫ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రైస్తవ కుటుంబాలు, పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద క్రైస్తవ కుటుంబాలకు అందించాలని కోరారు. క్రైస్తవులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఎం. లివింగ్ వాటర్, తాటిపర్తి ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

# దేవీనవరాత్రుల మంటపంలో అన్నదానం



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెంలో ఉన్న దేవీ నవరాత్రి ఉత్సవాల మంటపంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రావి రాంబాబు, బ్యాండ్ రమణ, ఈశ్వర్, శివనాధ్ ప్రసాద్, రెడ్డి, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.,

# దసరా పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

దసరా పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఊరూ వాడా, చిన్నా పెద్దా తేడా లేకుండా తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలు, నృత్యాలతో ఎంతో సందడి చేశారని అన్నారు. విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలని, అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా అమ్మవారికి అభిషేకం

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం , జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రాతఃకాల అర్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేద పారాయణం, నవగ్రహ జపములు, శ్రీ సూక్త మాన్య సూక్త పారాయణం, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, నిర్వహించారు., అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.,



# జూలూరుపాడు ఎస్సై రాణాప్రతాప్‌కు సన్మానం

*జూలూరుపాడు, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లాలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో జూలూరుపాడు మండల ఎస్సై రాణా ప్రతాప్ పోలీసులకు సంబంధించిన ప్రోగ్రాం ఎబిలిటీ సబ్జెక్టులో రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచారు. ఈ సందర్భంగా బంగారు పతకాన్ని సాధించారు. దీంతో ఎస్సైని జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నవీన్ రాథోడ్‌లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించారు.



# జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి దసరా పండుగ శుభా కాంక్షలు తెలిపారు. చెడు ఎంత శక్తివం తంగా కనిపిసిఉత్తున్నప్పటికీ చివరి మంచితనమే గెలుస్తుందని అన్నారు. ఈ దసరా పండుగను ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# ఉపకార వేతనాల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

2024-25 విద్యా సంవత్సరానికి ౹ జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలు నమోదు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాల ప్రకారం విద్యార్థి ఆధార్ సీడెడ్ బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలని జిల్లా అధికారి ఒక ప్రకటనలో తలెఇపారు. తపాలా శాఖ ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంకు అనే కొత్త బ్యాంకింగ్ సౌకర్యం ప్రవేశపెట్టారని, విద్యార్థులు ఐపీపీబీ ద్వారా సేవింగ్స్ ఖాతా తీసుకొనిఅతి తక్కువ ఖర్చు రూ.149తో జీఎస్టీ, కనీస బ్యాలెన్స్ నిర్వహణ లేకుండా తెవరవచ్చని తెలిపారు. అన్ని అర్హత పత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికై కృషి చేస్తామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మిషన్ భగీరథకు నూతనంగా ఏర్పడిన ఐఎన్‌టీయూసీ కార్మిక విభాగం కార్మికలు శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి వెళ్లి తమ సమస్యలు ఏకరువుపెట్టారు. అనంతరం కొత్వాలను శాలువ, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... కంపెనీలు కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఃలు కట్టెలా చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కలిగేలా కంపెనీలు సహకరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సుమన్‌రెడ్డి, చంద్రశేఖర్, పాండురంగారావు, ప్రభాకర్, అనీల్ కుమార్, అక్బర్, సాయి ప్రసాద్, శాంతన్, వై.వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, కందుకూరి రాము, యర్రంశెట్టి మధు, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానియేలు, నాగరాజు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని





నెహ్రూనగర్ రాతి చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో కాపర్తి వెంకటాచారీ, కందుకూరి రాము, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, మాలోత్ కోటి నాయక్, చిన్న పండు, ఉండేటి శాంతింవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

- ఇండస్ట్రియల్ పార్క్, సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా గ్రామం ఎంపిక
- సోలార్ విద్యుత్‌తో దేశాన్ని ఆకర్షించేదిగా మారనున్న సిరిపురం
- సిరిపురం గ్రామ రైతులు, ప్రజలతో భట్టి విక్రమార్క



**మధిర అక్టోబర్ 11, ప్రభాతవార్త :** సిరిపురం గ్రామం అంటే నాకు ప్రత్యేక అభిమానం ఉంది.గ్రామ ప్రజలను ఎప్పుడెప్పుడు కలవాలని చాలా రోజులుగా అనుకుంటున్నాను. సిరిపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నా ఆకాంక్ష సిరిపురం గ్రామ ప్రజలు రైతులతో తన మనసులోని మాటను ఆత్మీయంగా పంచుకున్నారు. శుక్రవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ చేసిన అనంతరం మధిరకు చేరుకున్న ఆయన సాయంత్రం కృష్ణాపురం, సిరిపురం గ్రామాలలో పర్యటించారు. కిష్టాపురం గ్రామంలో సీనియర్ నాయకుడు కర్నాటి రామారావు గృహానికి చేరుకున్న ఆయన అక్కడ స్థానికులతో మాట్లాడారు. అనంతరం సిరిపురం గ్రామానికి చేరుకున్న ఆయన గ్రామంలోని రామాలయంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో మనసు విప్పి ఆత్మీయంగా మాట్లాడారు. సిరిపురం గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం అని, ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఎండపల్లి రెవిన్యూ పరిధిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని అలాగే గ్రామ ప్రజలు కోరిన విధంగా అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ పనులు పూర్తయిన తర్వాత సిరిపురం గ్రామం దేశాన్ని ఆకర్షిస్తుందని అన్నారు. మార్పు రావాలి అభివృద్ధి చెందాలన్నా ప్రగతిశీల భావాలు కలిగిన రైతులు ప్రజలు నాయకులు సిరిపురం గ్రామంలో ఉన్నందునే సోలార్ విద్యుత్తు పైలట్ ప్రాజెక్టుగా ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గ్రామంలో వ్యవసాయ పంపు సెట్లకు ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసిన తర్వా ఇది ఎలా సాధ్యమైందో చూసేందుకు రావడానికి దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుంచి మంత్రులు అధికారులు గ్రామానికి క్యూ కడతారన్నారు. ప్రకృతి ప్రసాదించే సూర్యరశ్మి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి అవసరాలకు సరిపోయే విధంగా వాడుకొని మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అమ్మి అదనపు ఆదాయం ఆర్జించే విధంగా అభివృద్ధి చెందే సిరిపురం గ్రామం భవిష్యత్తులో దేశానికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలోనే సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి, మధిర నియోజకవర్గం లో సిరిపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. రైతులు, గృహ యజమానులపై రూపాయి భారం పడకుండా ప్రభుత్వమే పూర్తి పెట్టుబడి పెట్టి వాడుకున్న విద్యుత్తు పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన విద్యుత్తుకు సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వమే డబ్బులను చెల్లిస్తుందని దీని ద్వారా రైతులకు పంటలతో పాటు సోలార్ పవర్ అమ్ముకోవడం వల్ల అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపకల్పన చేసిందని వివరించారు. వ్యవసాయంపై ఆధారపడిన మధిర నియోజకవర్గాన్ని వ్యవసాయంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళుతున్నట్లు వివరించారు. ప్రభుత్వంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం మధిర ప్రజలు ఇవ్వడం వల్లనే ఇలాంటి అభివృద్ధి పనులు చేయగలుగుతున్నానని ఆయన అన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో భాగంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వర్లు, దుంప వెంకటేశ్వరరెడి, వనమా పిచ్చయ్య తదితరులు గ్రామాభివృద్ధికి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, సోలార్ ప్రాజెక్టుగా గ్రామాన్ని ఎంపిక చేయడం ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులనుకేటాయించడం పట్ల ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, సోలార్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపికచేయడం పట్ల ప్రజల్లోఉన్న అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో పర్యటించిన భట్టి విక్రమార్కకు ఊహించని రీతిలో స్వాగతం పలకడమే కాక గతంలో ఎన్నడూరాని విధంగా మెజారిటీని గ్రామం ఇవ్వడం జరిగిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల కంటే గ్రామానికి ఒక ప్రత్యేక గుర్తింపును ఇచ్చే విధంగా అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు నాయకులు గ్రామస్తులు ముక్తకంఠంతో ఆయనకు అభినందనలు తెలిపారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న భట్టి విక్రమార్కకు పెఎద్ద ఎత్తున గ్రామస్తులు నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ నాయకుల నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, దారా బాలరాజు, మల్లాది వాసులతో పాటు గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## డిప్యూటీ సీఎంను ఘనంగా సన్మానించిన న్యాయవాదులు



**మధిర అక్టోబర్ 11, ప్రభాతవార్త :** దశాబ్దాలుగా కలగానే మిగిలిన సబ్‌కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు భట్టి విక్రమార్కని కలిసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. మధిర ప్రాంతంలో దశాబ్దాలుగా కలగా మిగిలిన సబ్‌కోర్టు ఏర్పాటుకు, శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాన్ని పునర్నిర్మించేందుకుగాను రూ.24 కోట్లను మంజూరు చేయడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర న్యాయవాదులకు భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తన సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, దిరిశాల జగన్‌మోహన్‌రావు, కావురి రమేష్, చావలి రామరాజు,జ్ఞానేష్, రవి తదితరులు ఉన్నారు.

## రోడ్డెక్కిన ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు

**జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ఆరునెలల నుంచి చేస్తున్న పనికి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డెక్కారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరునెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఆస్పత్రి ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో గత మూడేళ్లుగా ఎంసీహెచ్ ఆస్పత్రిలో అరవైకి పైగా పారిశుధ్య కార్యక్రమంతోపాటు పలు పనులల్లో ఉద్యోగం చేస్తున్నామని, మూడేళ్లుగా జీతాలు సరిగా రావడంలేదని, కొంతమందికి మూడు నెలలనుంచి ఆరునెలల నుంచి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చారిత్రాత్మకం

- పదేళ్లలో కేసీఆర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు
- నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైందని, త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా స్కూల్‌శంకుస్థాపన అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని విమిర్శంచారు. నాణ్యమైనవిద్యను పేద విద్యార్థులకు అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదని మండిపడ్డారు. ఒక్కరోజు కూడా విద్యావ్యవస్థపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ట్రిపుల్ ఐటీని సందర్శించిన కేటీఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వంలో సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎవరికి రాలేదన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పదవులలో సింహభాగం మొదటి కాంగ్రెస్ నాయకులకే అన్నారు. గ్రూపు రాజకీయాలకు నియోజకవర్గంలో తావులేదని ఈసందర్భంగా కడియం స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థుల అభ్యున్నతికోసం కార్పోరేట్‌స్థాయి విద్యను అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా 28నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు



తెలియచేశారు. వీటిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు కలిపి ఒకేచోట ఏర్పాటు చేయబోతున్నారని పేర్కొన్నారు. అన్నివర్గాల వారు కలిసి ఒకచోట ఓ కుటుంబంలో చదువుకునేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణం కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో త్వరలో ఎంతో చారిత్రాత్మకమైన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా చేసుకోబోతున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

# విజయీభవ..!!



## - చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం..
## - జమ్మి చెట్టు.. శమీ వృక్షానికి పూజలు చేయడం మన సంప్రదాయం
## - రావణ సంహారానికి ముస్తామైన మైదానాలు
## - నేడు దసరా పండుగ..

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం... హిందూ బందువులకు అత్యంత ప్రతీ పాత్రమైన విజయదశమి పండుగను బుధవారం జరుపుకోనున్నారు. దేవతా ముహూర్తంగా భావించే విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయం తథ్యం అనే నానుడి ఉంది. దసరా రోజున జమ్మి చెట్టు శమీ వృక్షానికి పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. పాలపిట్టను దర్శించుకుంటే శుభం జరుగుతుందని భావిస్తారు. ఆయుధ పూజ, వాహన పూజలు చేయనున్నారు. రావణ సంహారానికి భద్రాద్రి కొత్తగూడెం జిఆల్ల వ్యాప్తంగా మైదానాలు సిద్ధం అయ్యాయి.

చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం. హిందూ బందువులకు అత్యంత ప్రతీపాత్రమైన విజయదశమి పండుగను శనివారం జరుపుకోనున్నారు. సంప్రదాయ వాదులు జరుపుకునే ప్రతీ పర్వదినానికి ఓ విశిష్టత, శాస్రేత్తయత ఇమిడి ఉన్నాయి. ఆశ్వయుజ మాసంలోని మొదటి తొమ్మిది రోజులూ శరన్నవరాత్రులుగా జరుపుకుంటారు. చివరి మూడు రోజులను దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వసేత్తంది. దేవతా ముహూర్తంగా భావించే విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయం తథ్యం అనే నానుడి ఉంది. తిధి, వారం, నక్షత్రం, బలంతో ప్రమేయం లేకుండా శ్రవణ నక్షత్రంతో కూడిన అశ్వయుజ దశమి అన్ని రకాల విజయాలను చేరువ చేస్తుందని చతుర్వర్గ చింతామణి తెలియజేస్తోంది.

- శమీ పూజ ప్రత్యేకం...

దసరా రోజున జమ్మి చెట్టు శమీ వృక్షానికి పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. వనవాసం తర్వాత ఏడాది పాటు అజ్ఞాత వాసానికి వెళ్లే ముందు పాండవులు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై దాచి విరాట రాజు కొలువులో మారువేషాల్లో గడుపుతారు. అపరాజితాదేవిని శమీ వృక్షం రూపంలో ఆరాధించి ఏడాది తర్వాత ఆయుధాలు ధరించి యుద్ధంలో కౌరువులపై విజయం సాధిస్తారు. దేవతలు, రాక్షసులు కలిసి చేసిన క్షీరసాగర మధనంలో సైతం అమృతం ఆవిర్భవించింది కూడా దసరా రోజునే అని పురాణ వచనం. త్రేతాయుగంలో సైతం శ్రీరాముడు ఇదే రోజున రావణసంహారం చేసినట్లుగా ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. చేసే పనుల్లో విజయం, వాంఛిత ఫలద్రం అవుతుందని నమ్మేవాళ్లు అందరూ నిత్య జీవితంలో తాము ఉపయోగించే పరికరాలను దసరా రోజున ఆయుధపూజ పేరుతో ఆచరిస్తారు.

- పాలపిట్ట దర్శనం..

దసరా పండుగ రోజు సాయంత్రం పాలపిట్టను చూస్తే శుభం కలుగుతుందనే నమ్మకం ఉంది. ఈ రోజున మూడు రకాల పక్షులను చూడటం ఆనవాయితీ. పాలపిట్టను చూస్తే పాపాలు, కర్రెపిట్టను చూస్తే కష్టాలు, గరత్మంతుడు అంటే గద్దను చూస్తే గండాలు తొలగుతాయని ప్రజల నమ్మకం.

- మహిషాసుర మర్ధనం


బ్రహ్మదేవుడి వరగర్వంతో దేవతలతో యుద్ధానికి తలపడిన మహిషాసురుడు ఇంద్రపదవిని చేపడతాడు., రాక్షస సంహారం కోసం దేవతల ప్రార్ధన మేరకు త్రిమూర్తుల తేజం కలిసి ఆవరించిందే ఆదిశక్తి అవతారం. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బాహువులుగా, బ్రహ్మ తేజ పాదాలుగా పద్దెనిమిది చేతులతో సర్వ దేవతల ఆయుధాలతో అశేషమైన శక్తి సంపన్నురాలిగా ఆవిర్భవించిన ఆ శక్తి స్వరూపిణి. తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి మహిషాసురున్ని అంతమొందించింది. పదో రోజున ప్రజలు సంతోషంగా జరుపుకున్న వేడుకనే విజయదశమిగా స్థిరపడిందంటారు. అందుకే ఈ నవరాత్రులు అమ్మను వివిధ రూపాల్లో ఆరాదిస్తారు.

# వర్షపు నీరు నిల్వకుండా రోడ్డు, డ్రైన్‌లు నిర్మాణ పనులు చేపట్టాలి

## మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*రఘునాథపాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు, డ్రైన్‌ల నిర్మాణ పనులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.27లక్షలతో పుటానితండాలో చేపట్టిన అంతర్గత 5, సిసిరోడ్లు నిర్మాణ పనులకు రూ.కోటి 36లక్షల50వేలతో బూడిదంపాడులో చేపట్టిన 27, సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.10లక్షలతో సూర్యతండాలో చేపట్టిన ఒక సిసి రోడ్డు పనులకు శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో చేపట్టిన రోడ్డు, డ్రైన్, నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సత్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లను ఘనంగా సన్మానించారు. రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సేవలను గుర్తించి రూ.5వేలు ప్రోత్సాహక బోనస్ అందజేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, ఆంగోత్ మంగీలాల్, శివరామకృష్ణ, ముత్తమ్మ, సీత, కళావతి, కుమారి, కలమ్మ, రమణ, శ్రీనివాస్, ప్రసాద్, కన్నా, నాగేశ్వరరావు, తిరుపతి, రాజు, మహర్షి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

## -సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని కే.వీరభద్రాపురం గ్రామ సీపీయం శాఖ మహాసభ పూసం వెంకన్న అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ శాఖ మహాసభలో సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని తొలుత సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. లౌకిక వాదానికి భిన్నంగా కొన్ని పార్టీలు మతోన్మాదాన్ని ప్రోత్సహించడం దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఆయన అన్నారు. యుపీఏ 1 ప్రభుత్వానికి కమ్యూనిస్టులు మద్దతు పలికారని, ఆ సమయంలో దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టుల పాత్ర కీలకమని, ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, కార్మికుల చట్టాలు, ఆ సమయంలో వచ్చినవేనని ఆయన గుర్తు చేశారు. రైతులకు రూ.లక్షలు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిందని, కానీ ప్రస్తుతం కేసీఆర్ చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా పీ.అచ్చిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కాటా బుచ్చిరాజు, వెంకన్నబాబు, రమేష్, శివరామకృష్ణ, రాజమ్మ, రంగమ్మ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.





# విద్య,ప్రాథమిక అంశంగా ప్రజా ప్రభుత్వం పటిష్ట చర్యలు

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఆదర్శంగా రఘునాథపాలెం మండలంగా తీర్చిదిద్దుతున్నాం

### పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త పాటించాలి

### మంచుకొండ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం

### రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

*రఘునాథపాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల పనులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి కావాల్సిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20,30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీపడలేకపోతున్నారని ఆలోచించి ప్రపంచంతో పోటీపడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా దేశాలు ముందు ఉన్నాయని,వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని, అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. మంచి భారతదేశ పౌరులు ఎలా ఉండాలని చాటే విధంగా తయారు చేసే స్వామి నారాయణ ట్రస్ట్ కంటే మిన్నగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలను తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు.మండలంలో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని, ఇస్కాన్ పాఠశాల, కిచెన్ కృష్ణ దేవాలయం ఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్‌కు తెలిపారు. స్వామి నారాయణ, సమీకృత విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని, ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన పిల్లలు చిన్న వయస్సులో గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై మరింత దృష్టి పెట్టాలని, వీటిని ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి మన పిల్లలు భవిష్యత్తు కోసం 5వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. బుగ్గవాగు నీళ్ల ఈ మండలానికి తేవడానికి కాలువల కొరకు భూములు ఇస్తే తీసుకొని వస్తానని, లేని పక్షంలో సాగర్ లిఫ్ట్ ద్వారా ఈ మండలానికి నీళ్లు తెస్తానన్నారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో 3 పంటలు పండే ప్రాంతంగా రఘునాథపాలెం ఎదగాలన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ క్రింద 18వేల కోట్లు రుణమాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2లక్షలపైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. సన్నాలు పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ప్రకటించామన్నారు. రైతుల పంటలకు కూడా పంటల భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాకు, రాష్ట్రానికి చారిత్రాత్మక రోజు అవుతుందని అనేక ప్రాంతాల్లో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని, కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్యనాణ్యమైన విద్య అందాలని ఆశిస్తారని అది అందించేందుకు ఇంటిగ్రేటెడన విద్యా సంస్థలు దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు కలిపి నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులు క్రీడా వసతులు, మంచి పౌష్టికాహారం అందించే దిశగా కృషి చేస్తామన్నారు. మంత్రి ఆదేశాల మేరకు సంవత్సర కాలంలో సివిల్ పనులు నాణ్యతతో పూర్తి చేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా అన్ని కులాలు, మతాల వారు కలిసి ఒకేచోట చదువుకునే అవకాశం లభిస్తుందన్నారు. దీని వల్ల అందరూ సామరస్యంగా బాగా చదివే అవకాశం ఉందని, దీని వల్ల ప్రతి వర్గానికి లాభం చేకూరుతుందని, సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు నిర్మిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేరా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, నగర కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# అంచెలంచెలుగా... అసమాన్యుడిగా

## రియల్ ఎస్టేట్లో ... రాజకీయాల్లో రియల్ హీరో

## బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్

*రఘునాథపాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*



ఎన్నో ఆటుపోట్లను అధిగమించి, కష్టాలను దిగమింగి పదిమందికి బోయినపల్లి లక్ష్మణ్‌గౌడ్ ఖమ్మం ఆత్మ చైర్మన్ ఆదర్శంగా నిలిచారు. ఎదిగిన కొద్ది ఒదిగుండాలనే సుగుణం గల ఏక లక్ష్మణుడుగా సాధ్యం చేసి స్వీయ అనుభవాలనే జీవిత గుణపాఠాలుగా మలుచుకున్న మహోన్నత వ్యక్తి ఆయన.రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో జన్మించి గ్రామ, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో రియల్ రంగంలోనే కాకుండా రాజకీయాల్లో సైతం లక్ష్మణ్‌గౌడ్ తనదైన ముద్ర వేసుకుని అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. ఆనాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలోనే కాకండా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డైనమిక్ మంత్రి, జిల్లా అభివృద్ధి తన అభివృద్ధిగా ముందుకు వెళుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి తనకంటూ ఒక ముద్ర వేసుకుని గ్రామ స్థాయిలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

*ఖమ్మం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

పండుగ విజయదశమి పండుగ అని తెలుగు ప్రజల అందరికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శక్తి ఆరాధనకు ప్రాముఖ్యత ఇచ్చే ఈ పండుగను ప్రజలందరు ఘనంగా జరుపుకోవాలని మంత్రి తుమ్మల తన ఆకాంక్షను తెలిపారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి పదవ రోజున అతన్ని వదించిన సందర్భంగా ప్రజలంతా ఆనంద ఉత్సవాలతో జరుపుకునే పండుగ అన్నారు.తెలంగాణతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ విజయదశమిని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# అంబా భవాని గుడిని సందర్శించిన మంత్రి తుమ్మల

*కార్పొరేషన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో 25వ డివిజన్ రిక్కాబజార్‌లో ఉన్నటువంటి మాతశ్రీ అంబా భవాని గుడిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు. మందిర కమిటీ మంత్రి తుమ్మలకు పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబా భవానిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అదే విధంగా ఈ గుడి కమిటీకి ఏ సహాయ సహకారాలు కావాలన్నా అన్నివేళల అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు మాట్లాడుతూ అంబా భవాని గుడి కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గుడి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్, రాకుండే కృష్ణ, ఏరువా కృష్ణమూర్తి, మందిర కమిటి అధ్యక్షులు గోజే శ్రీనివాస్, రవి, మైనార్టీ నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణి ప్రగతిపథం

**- బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గించుకోవాలి**

**- మణుగూరు, పీకేఓసీల విస్తరణ అనుమతులకు కృషిచేస్తా**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*

ఎంతో ఘనచరిత్ర గల సింగరేణి సంస్థ ప్రగతిపథంలో కొనసాగుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి జీవనోపాధి కల్పించడం ఎంతో అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీలో నిర్వహించిన ఉజ్వలసింగరేణి-ఉద్యోగుల పాత్రపై అవగాహన, ఆత్మీయ సహపంక్తి భోజనాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలకు, విద్యుత్ థర్మల్ కేంద్రాలకు సకాలంలో బొగ్గు సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణి సంస్థపై ఉందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంస్థ మరింత ప్రగతి సాధించేలా పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.



సింగరేణి సంస్థ, ఉద్యోగుల పట్ల రాష్ట్రముఖ్యమంత్రికి ఎంతో ప్రేమ ఉందని, సింగరేణీయులపై ప్రత్యేక అభిమానంతో కంపెనీ లాభాల్లో 33శాతం వాటా ప్రకటించారని, కాంట్రాక్టు కార్మికులకు కూడా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో రూ.5వేలు బోనస్ అందజేయడం జరిగింద న్నారు. మణుగూరు ఓసీ, పీకేఓసీ గనుల విస్తరణకు భూసేకరణ విషయంలో అవసరమైన ప్రణాళికలు తయారుచేస్తే ప్రభుత్వ అనుమతుల కోసం కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో టి.లక్ష్మిపతిగౌడ్, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావు, ఎం.అనురాధ, మేనేజర్లు రాంబాబు, సురేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సీఎంవోఏఐ వైస్‌ప్రెసిడెంట్ సాయిల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన గనులు

**- మణుగూరు శాఖా గ్రంధాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*



గ్రంధాలయాలు విజ్ఞాన గనులని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణంలో నూతనంగా నిర్మించిన మణుగూరు శాఖా గ్రంధాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు, యువకులు చదువడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంధాలయంలో ఉన్నాయని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రంధాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ గీత, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*



మణుగూరు మండల కేంద్రంలో గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం గంటారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన అశ్వాపురం జట్టుకు రూ.25వేల నగదు, విన్నర్స్ షీల్డ్, మణుగూరు జట్టుకు రూ.15వేల నగదు, రన్నర్స్ షీల్డ్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్ డీఎస్సీ గ్రూప్ సురేష్‌కు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*



మణుగూరు మండలం రామానుజవరంలో ఫిజికల్‌సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జి.సురేష్ టార్గెట్ డీఎస్సీ గ్రూప్‌ను ఏర్పాటుచేసి ఆన్‌లైన్‌లో ఉచితంగా కోచింగ్ ఇచ్చారు. ఈ కోచింగ్ తీసుకున్నవారిలో 50మంది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ప్రభుత్వ కొలువు సాధించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సురేష్‌కు అభినందనలు తెలిపారు.

## దుర్గా మాత మండపం వద్ద అన్నదానం

*అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.*

మండలంలోని 24గ్రామ పంచాయతీలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు,చిన్నారులు వైభవంగా నిర్వహించారు.గత బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ సంబురాలు గురువారం అటుకుల బతుకమ్మగా,శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మగా,శనివారం నానె బియ్యం బతుకమ్మగా,ఆదివారం అట్ల బతుకమ్మగా,సోమవారం అలిగిన బతుకమ్మగా,మంగళవారం వేపకాయల బతుకమ్మగా,బుధవారం వెన్నముద్దల బతుకమ్మగా తొమ్మిదివ రోజు సద్దుల బతుకమ్మగా వివిధ అవతారాలతో గౌరమ్మ మహిళల నుండి ప్రత్యేకపూజలు అందుకుంది.ఎంగిలిపూల బతుకమ్మ రోజునుండి సద్దుల బతుకమ్మ రోజువరకు అన్నిగ్రామాలలో మహిళలు చిన్నారులు రాత్రివేళలో గౌరమ్మకు వివిధ రకాల బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా కాలం గడిపారు.చివరిరోజు సాయంత్రం నుండి కాంతివంతమైన వెలుతురులో మహిళలు కోలాటాలు బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మలను పారే నీటిలో నిమజ్జనం చేశారు.

## ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారికి ఘన సన్మానం

*చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ నిర్వహణలో అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి నూతన ఉపాధ్యయులను వారి తల్లిదండ్రులను గ్రామపంచాయతీ ఆవరణంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథులుగా వివేకనంద కళాశాల ప్రిన్సిపాల్ మోటూరి కొమురయ్య, తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘ అధ్యక్షులు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉడుగుల రాజమౌళి, మాజీ సర్పంచ్ పార్వతి, వెంకటేశ్వర్లు, వెంకట్‌రాములు, గుబ్బల మహేందర్‌రెడ్డి, అబ్దుల్ కలాం, ఫౌండేషన్ సభ్యులు పరికి మధూకర్, మాడుగుల కుమారస్వామి, చిలపాక స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదని ఈ ఎనిమిఇది మంది నూతన ఉపాధ్యాయులు నిరుపేద పిల్లలకు విద్యను దానం చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన మీరంతా ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని ఉన్న ఉరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. అందె వెంకట్‌రాములు, బొమ్మల మహేందర్‌రెడ్డి, సృజన్‌రెడ్డి, సురేష్, కిరణ్, మనోజ్, ఎండి. అబ్దుల్, షరీఫ్‌లతో పాటు తల్లిదండ్రులు మెరుగు బాబు, పూలమ్మ, పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

*మహబూబాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త:*



విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని, పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలోనే ఉందన్నారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలు వారు కొరుకున్న రంగాల్లో విజయం సాదించాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని తెలిపారు.

## మెడల్స్ సాదించిన పోలీస్‌లను అభినందించిన ఎస్పి

*మహబూబాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త:*



ఈ నెల 3,4తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసులకు పలు పథకాలను సాదించారు. ఈ సందర్భంగా శుక్రవారం పథకాలు సాదించిన బాంబ్‌స్క్వాడ్‌లో పథకాలు సాదించిన రామయ్య-2గోల్డ్, అంజయ్య-1గోల్డ్, నగేష్-1గోల్డ్, మహేష్-1గోల్డ్, బ్రాంజ్-1, యాకయ్య-1గోల్డ్, వెంకటయ్య-2బ్రాంజ్‌తో చాంపియన్ షిప్, ఫోరెన్సిక్ మెడికల్ క్రైమ్ ఫొటోగ్రఫి విభాగంలో ఎస్సై రమాదేవి-1 సిల్వర్, క్రైమ్ ఇన్విస్టిగేషన్ శ్రీక -1బ్రాంజ్, కంప్యూటర్ అవెర్నస్‌లో శ్రీకాంత్-1గోల్డ్, ఆఫీస్ ఆటోమేషన్ శ్రీకాంత్-1బ్రాంచ్, బబ్సర్ వేషన్ టెస్ట్ శ్రీకాంత్-1గోల్డ్, నార్కోటిక్ డాగ్ శివరాజ్-1సిల్వర్, పోలీస్ పొట్రైట్ మధు-1బ్రాంజ్‌లు గెలుచుకోగా వారిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఆర్.ఐలు అనిల్, సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజిపేటలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

*బయ్యారం,అక్టోబర్11,ప్రభాతవార్త:*

మండలంలోని బాలాజిపేట గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలోని వరదయ్య కుంట చెరువుకట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై తిరుపతి బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బతుకమ్మ తల్లి తెలంగాణ ప్రజలందరి ఆరాద్య దైవం అన్నారు. మహిళలకు ప్రత్యేకమైన పండగు బతుకమ్మ అని ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. విగ్రహా ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, వీరన్న, యాకాంబ్రం, సురేష్, రమేష్, వేణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతరాంలో ఘనంగా పూజలు

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం మహిషాసుర మర్ధిని అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకల జనులు సౌభాగ్యంగా అష్టైశ్వర్యాలతో విద్యబుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకల జనులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మతల్లి మహిళ ఉత్సవ కమిటీ వేదపండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. తదనంతరం ముదిరాజ్‌కుల పెద్దలు వరంగల్ రోడ్డులోని పెద్దమ ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించి ఇలాంటి భక్తి



భావనతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొనసాగించడం చాలా ఆనందకరం శుభదాయకరమని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు పోలబోయిన మురళీధర్, ముత్యాల సతీష్, దండు రాజు, ఎదురబోయిన రామస్వామి, జినుకుల రాజు, లక్కల నరేందర్, గుట్ట రత్నం వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రథీత, ప్రవీణ్, రావిళ్ల పద్మజా, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అదర్‌సండే రమాదేవి, కొలిమెర్ల రాదిక, వలుస శారద కోల పద్మ, పోతులూరి విజయలక్ష్మి, బిట్ల రమ్య, వేముల సునిత, పామునూరి స్వరూప రాళ్లబండి సరోజన సూత్రపు సరిత, రావుల స్వరూప, పోశాల కవిత, ద్యాగల ప్రియాంక, దేశిని సంఘవి, మామిడాల సరోజన తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా గొప్ప మహోన్నత మైన వ్యక్తి

పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో వేలాది పరిశ్రమలు పెట్టి లక్షలాదిమంది ఉపాధినిస్తూ లక్షలాదిమందికి విజయం అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి కీర్తిశేషులు రతన్‌టాటా అని మహాత్మా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ అన్నారు. రాజీవ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో రతన్‌టాటా సేవలు ఎన్నటికీ మరువలేవని అన్నారు. ఆయన మరణం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు నిరుద్యోగ లోకానికి తీరని లోటు అన్నారు. రతన్‌టాటా జంతు ప్రేమికుడు, అజాత శత్రువు అంటూ ప్రజలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, వీరమళ్ల బాబయ్య,తమ్మి మధు, లింగయ్య, యువచైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీరలు, మెమోంటోలు అందచేసిన పొన్నాల నాగరాజు

రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతీ సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా ఆకర్షణీయంగా ఉన్న బతుకమ్మలను ఎంపికచేసి ఆ మహిళా సోదరీమణులకు మెమెంటోలు, చీరలను సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు బహుమతులు పంపిణీచేశారు. ప్రథమ బహుమతిని దుంప రేణుక, గాదె సిద్దెంకి వసంత, బోనాసి అరుణ, మడుపు గాయత్రి, ఉత్తెపుఉమారాణి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి పల్లపు అంజమ్మ, గాదె సిద్దెంకి హరిత, కొత్తపల్లి శోభ, పుప్పాల రమాదేవి, ద్యాగల సత్తెమ్మ బహుమతులు పొందారు. తృతీయ బహుమతి పల్లపు భాగ్య, గాదె సిద్దెంకి కవిత, బోనాసి ఎలేంద్ర, మడికంటి అరుణ, బోయిని కవిత, పొందారు. ఉత్తమ బతుకమ్మ పాటల గాయకురాలుగా మద్దెల బాలమణి, కొట్టె వెంకటమ్మ, గనిపాక యాదలక్ష్మీ, మడుపు దేవేంద్ర, ద్యాగల మల్లమ్మ బహుమతులు పొందారు. గత తొమ్మిదేళ్ల నుంచి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రతీ సందర్భంగా పొన్నాలనాగరాజు అందచేస్తున్నారు. ఉత్సవంలో పాల్గొన్న అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నేడు జరిగే దసరా ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు స్థానిక తహసీల్దార్ ప్రత్యేకాధికారి ముప్పు కృష్ణ, నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షతన గ్రామాభివృద్ధి కమిటి పాలకవర్గంతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో తహసీల్దార్, గ్రామీణ సిఐ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామీణ సిఐలు మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ నెలకొనే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా నిర్వహించుకునే పండుగలు స్నేహ సంబంధాలతోనే జరుపుకోవాలని సమాజంలోని ప్రజలకు సమస్యలు సృష్టించే విధంగా ఘర్షణలు అలజడులు చేయరాదని ఆయన సూచించారు. దసరా వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన అటు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, విపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. యువత పక్కదారికి వెళ్లకుండా క్రమశిక్షణతో మెదిలి దసరా సంబురాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. కావాలని ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోలీసులు మర్యాదలు తప్పవని, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను వివిధ పార్టీ నాయకులను, తహసీల్దార్, సిఐ సమన్వయ పరిచి శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, గ్రామస్తులు, గ్రామాభివృద్ధి కమిటీ పాలకమండలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి చెందడం విచారకరం

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభ్రాతవార్త



మండల మల్లయ్య అకాల మరణం చెందడం విషాదకరమని మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, మృతదేశంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిత్యం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాదించే మల్లయ్య ఇలా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సోసైటి రైతులకు రుణాలు పంపిణీ

టేకులపల్లి,ప్రభాతవార్త, అక్టోబర్ 11:

టేకులపల్లి మండలంలోని బేతంపూడి సొసైటిలో శుక్రవారం రైతులకు రుణాలను పీఏసీఏస్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు పంపిణీ చేశారు. 1881 మంది రైతులకు రూ.6.30 కోట్లు రుణమాఫీ కింద పంపిణీ చేయగా 1415 మంది రైతులకు రూ5.31 కోట్లు డెబిట్ వేవర్ లోన్ అందజేశారు. 250 మంది రైతులకు 1.22 కోట్లు పాత రుణాలు సద్వినియోగం చేసుకోవాలని లక్కినేని సురేందర్‌రావు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి కార్యదర్శి ప్రేమాచారి, వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ఉదయ్, ఇస్తారి పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి వీధిలో ఘనంగా దేవినవరాత్రులు

టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 11:



టేకులపల్లి మండల కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలో తొమ్మిదొరోజు దేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చండీ హోమం, ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారిని మహిషాసురమర్ధని అవతరం శుక్రవారం అలంకరించారు. 9రోజుల పాటు అమ్మవారిక అలంకరించిన



చీలు వేలంపాటను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎంఆర్‌జీవీ యూత్ , దేవినవరాత్రుల కమీటి సభ్యులు రావురి సతీష్,బ్రహ్మాచారి, మణికంఠ, గోకుల్(టీంకు0 అనుదీప్, సునిల్, సంపత్, అనిల్, సాయి పాల్గొన్నారు.

## జెకె కాలానీలో అమ్మవారి మహ అన్నదానం.. పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:

మండలంలోని జేకే కాలనీలో దుర్గ దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాథవరావు,కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు వడియాల చిట్టిబాబు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమీటి కమీటి ప్రధాన కార్యదర్శి మమ్మద్ జాఫర్, సినియర్ అధ్యపకులు నాగిరెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ చేరుపల్లి శ్రీనివాస్, యూత్ కమీటి సభ్యులు ఎస్‌కే చోటు,ఏలుగు సమంత,ఉమేష్,నిరంజన్,చిన్న,పింగళినరేష్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన చాగంటి రాజేందర్ గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబం కడు పేదరికంలో ఉండగా వారికి తన మిత్రులు ఎస్సెస్సీ 2002-2003 వ సంవత్సరానికి చెందిన వారు రూ.18516 రూపాయలను ఆర్థిక సాయం అందించారు.

## బాలుడి ప్రాణాలు కాపాడిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్

**-స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సన్మానం**



నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రాత్రి అంగడి సెంటర్‌లో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో తన విధులు నిర్వహిస్తున్న క్రమంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న సమయంలో కాలువలో నీల్లు నిండుగా ఉన్నాయి. అనుకోకుండా అటుపక్కనే ఒక బాలుడు ఆ కాలువ లోతులో పడి మునిగిపోయి చేతులు పైకి ఉండటం చూసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు వెంటనే కాలువలో దూకి బాలుడి ప్రాణాలను రక్షించాడు. విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వారిని మున్సిపల్ ఆఫీసులో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ ఎన్ఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తొగరు దేవేందర్, పాలడుగుల నాగరాజు, మున్సిపల్ ఉద్యోగులు, అశోక్ కుమార్, నరసింహస్వామి, సదయ్య, కాట శ్రీనివాస్, రవీందర్, బాబు, కర్ణాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

దుగ్గొండి మండల కేంద్రంలో, తిమ్మంపేట శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిశాసుర వర్దిని అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులు అంగరంగ వైభవంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజలు రాము, భరద్వాజ్, కడివెండి శివశర్మ, భక్తులు రాజేష్, అజయ్, పవన్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో కాళికాదేవిగా అమ్మవారు
## ఘనంగా నవదుర్గల బాలికార్చన, సుహాసిని పూజ





అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు 9వ రోజైన శుక్రవారం శ్రీ కాళికా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు,సహస్ర పారాయణాలు జరిపారు. ఉదయం ఆరు నుండి 9 ఏళ్ళ లోపు ఆడపిల్లలకు నవదుర్గల రూపక బాలికార్చన మరియు సుహాసిని పూజలను ఘనంగా జరిపారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలోశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాసురమర్ధిని దేవిఅలంకరణలో వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శన మివ్వడం జరిగింది. అదే విధంగా రామాలయం, కోనేటిబజార్, మద్దిరావమ్మగుడి సెంటర్, నందమూరికాలనీ, ఫైర్ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా సాయంత్రం అన్ని మండపాల వద్ద సందడిగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం డ్రైవర్స్ కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీ విజయదుర్గ దేవి ఆలయం వద్ద వద్ద దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరామమూర్తి ప్రారంభించి మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా అమ్మవారికి ఈ తొమ్మిది రోజులు విశేష పూజలు భవాని మాల ధారణ ధరించిన వాళ్ళకి ప్రతీ రోజు భిక్షను ఏర్పాటు చేయడం నేడు సుమారు 2వేల మందికి అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. గత 32ఏళ్ళుగా అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వీధికుక్కల దాడిలో విద్యార్థికి తీవ్రగాయాలు

జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలో వీధికుక్కల దాడిలో చిన్నారి విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన ఒకటవ తరగతి చదువుతున్న మాదరిశెట్టి మహోన్నత్ (7) ఇంటిబయట ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా వీధికుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా వెంటనే కుటుంబ సభ్యులు మహోన్నత్‌ను చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జనగామ పట్టణంలో అన్నివార్డులలో కూడా వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళ అయ్యిందంటే చాలు చిన్నాపెద్దా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వీధులలో బైక్‌లపై వెళ్లేవారిని సైతం వదలకుండా వారివెంట పడుతుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తరువాత పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నాచారం జగదాంబ సమేత ఆలయంలో
## ఘనంగా శ్రీ చక్ర రాజగోపుర కలశ ప్రతిష్ఠ వేడుకలు



దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం



శ్రీచక్ర రాజగోపుర కలశ ప్రతిష్ఠా వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. భక్తజన సందోహం మధ్య వేద మంత్రాల నడుమ ప్రతిష్ఠా వేడుకలను కమనీయంగా నిర్వహించారు. కాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ ప్రతిష్ఠా వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, పూజారులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేశారు. అనంతరం కమిటి సభ్యులు స్వామివారి శేషవస్త్రాలతో ప్రజాప్రతినిధులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె గోపురం మీద శ్రీ చక్ర రాజగోపుర కలశ ప్రతిష్ఠను వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ప్రజలందరికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ శక్తి ఆరాధనకు ప్రాముఖ్యత ఇచ్చే ఈ పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని తుమ్మల ఆకాంక్షించారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని 9రోజుల పాటు యుద్ధం చేసి 10వ రోజున అతన్ని వధించిన సందర్భంగా ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగను తెలంగాణతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ విజయదశమి సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

# నేటి నుండి కోట మైసమ్మ జాతర ప్రారంభం

**కారేపల్లి, అక్టోబర్ 11, (ప్రభాతవార్త) :** ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో 2వ అతి పెద్ద జాతరగా చెప్పుకునే సింగరేణి మండలం పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ పరిసరాలలో కోట మైసమ్మ జాతర శనివారం నుండి ప్రారంభం అవుతుంది. విజయదశమి రోజున జాతర ప్రారంభమై 5రోజుల పాటు నిర్విరామంగా కొనసాగుతుంది. కొలిచిన వారికి కొంగుబంగారమై భక్తుల తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంతోముగిసాయి. కోట మైసమ్మ అమ్మవారి జాతర విజయదశమి నాడు ప్రారంభమై 5రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఆలయ కమిటీ వారు 5రోజులకు సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల నుండి కూడా ఈ జాతరకు లక్షలాదిమంది పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనాలకు దసరా రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా చెప్పవచ్చు. వాహన పూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. ఆలరింపచేయనున్న వినోదం జాతరను





పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేక వినోద వాతావరణం నెలకొంటుంది. జాతరకు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాటట్నాలు, ఇతర వినోద యాత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డ్యాన్స్ కోలంబో, వంటటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు శ్రీ కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. వేదాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాట్లు వనులు పూర్తి కావస్తున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు నిర్వహించారు. అదే విధంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం పర్యవేక్షణలో 150మందికి పైగా పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ రద్దీ సమస్య తగ్గించే క్రమంగా ప్రత్యేకంగా మూడు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి రూట్ మ్యాప్‌లను పొందుపరిచారు. అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ... జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభ మధ్దతుల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎన్ఎస్‌పి కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**వైరా, అక్టోబర్11,(ప్రభాతవార్త):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కనకదుర్గమ్మ వారు శ్రీమహిషాసురమర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. 9 అవతారాల్లో మహిషాసుర మర్దినిని మహోగ్రరూపంగా భావిస్తారు. మహిషాసురిని సంహరించిన శుద్ధ నవమిని మహర్నవమిగా జరుపుకుంటారని అర్చకులు తెలియజేశారు. మహిషాసురమర్దిని ఆరాధన వలన భయాలు తొలగిపోతాయని సకల దోషాలు నివృత్తి అవుతాయని శత్రువుల పైన సర్వ కార్యాల్లోను విజయం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. శుక్రవారం రోజు కాలనీలో అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. 9 రోజులు బతుకమ్మ వేడుకలను వైరాలోని ఎన్ఎస్‌పి కాలనీవాసులు మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా 9 రోజులు రకరకాల పూలతో బతుకమ్మను కొలుచుకుంటూ కలిసికట్టుగా ఒక చోట అందరూ ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటపాటలతో నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటలు పాడుతూ కోలాటంతో మహిళలు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ రోజు నిమజ్జనం చేశారు. ఎన్ఎస్‌పి కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులతో సమీక్ష



**కారేపల్లి,అక్టోబర్ 11, (ప్రభాతవార్త) :** మండల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని మండల స్పెషల్ అధికారి నవీన్‌కుమార్ పేర్కొన్నారు. సింగరేణి మండలంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌కుమార్ శుక్రవారం వివిధ శాఖల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాను సారం ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. మండలంలో 5కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కారేపల్లి, మాదారం, విశ్వనాథపల్లి, సీతారాంపురం, మాణిక్యారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అదధికారులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎం సంపత్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బట్టున్వ అశోక్, ఎంపీవో రవిప్రసాద్, సీఈవో బొల్లు హన్మంతరావు, ఏఈవోలు, సీసీలు, సహకార సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో అన్న ప్రసాదం

**కారేపల్లి,అక్టోబర్ 11, (ప్రభాతవార్త) :**



మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలలో శుక్రవారం మహాఅన్న ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా ప్రసాద కార్యక్రమాన్ని కారేపల్లి రూరల్ సిఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారాం, ఆలయ చైర్మన్ తురక నారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. బిహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ గుగులోతు రవి, రాధా దంపతుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ బహుమతులు





**కారేపల్లి, అక్టోబర్ 11, (ప్రభాతవార్త) :** కారేపల్లి మండల మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమనమ ముగింపు (సద్దులబతుకమ్మ) సంబురాలు సందడిగా సాగాయి. తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించిన మహిళలు మేళతాళాలతో ఊరేగింపుగా నడిచారు. ప్రధాన సెంటర్‌లో బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ మహిళలు కోలాట నృత్యాలు ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలలో పాలుపంచుకున్న మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమాపతి, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బతుకమ్మ సంబురాల తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన చరిత్ర ఉందన్నారు. ఆడపిల్లను బతుకనిద్దాం. చదువుకోనిద్దాం.. అనే నినాదంతో ఐద్వా బతుకమ్మ సంబురాలను జరుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర జ్యోతి, పోతర్ల సునిత, నాయకురాళ్ళు మేకల స్వరూప, బూసరాజు నాగమణి, నున్నా రమాదేవి, వడ్లూరి వాణి, గోసుల ఉషా, భవాని, సింధు, రమ్య, ప్రమీల, రమణ, వీరలక్ష్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ అర్చన పూజ

**చెన్నారావుపేట, (ప్రభాతవార్త)**



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం కుంకుమ అర్చన పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. పూజారి గణేష్ శాస్త్రి ఆధ్వర్యంలో చేపట్టిన కుంకుమార్చన పూజకు మహిళలు తరలివచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని, మహిళలు పాల్గొన్నారు.

## .రహదారులకు సీసీ ఏర్పాటు చేయండి...
## చినుకు పడితే చిత్తడే....

**కారేపల్లి, అక్టోబర్ 11,, (ప్రభాతవార్త) :**



మా రహదారి మార్గాలు బురదమయమై పాదచారులు సైతం నడవలేని దుస్థితిలో ఉన్నాయి. మా సమస్యను అర్థం చేసుకొని రహదారి మార్గాలను సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే.... సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కేసీఆర్ కాలనీ 20 కుటుంబాల వాసుల దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం పడిన రోడ్లన్నీ బురదమయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది. ప్రజా ప్రతినిధులు నాయకులు కేవలం కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది...? ఏమి లేదు అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇటీవల బుగ్గవాగుకు ఒకేసారి వరద ఉధృతంగా రావడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు రాజకీయ నాయకులు మా సమస్యను పరిష్కరించడం లేదని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాత కేసీఆర్ కాలనీ దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా ఎర్రవరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# బిల్లుపాడు, తల్లాడలో ఎమ్మెల్యే రాగమయికి అపూర్వ ఆదరణ




*తల్లాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు బిల్లుపాడు, తల్లాడ గ్రామాల్లో అపూర్వ ఆదరణ కనిపించింది. బిల్లుపాడుకు రాత్రి గం. 6.00లకు ఎమ్మెల్యే దసరా ఉత్సవాల్లో పాల్గొంటారని నాయకులు ప్రచారం చేయగా ఆమె రాత్రి గం. 10.00లకు బిల్లుపాడు, గం. 10.30కు తల్లాడకు రాగా ఆమె కోసం మహిళలు బతుకమ్మలు ఆడుతూ స్వాగతం పలికారు. బిల్లుపాడులో ఇటీవల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి ప్రేమలత మరణానంతరం తొలిసారిగా రాగమయి బిల్లుపాడు రాగా మహిళలు వందల సంఖ్యలో హాజరై ఆమెతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిల్లుపాడు గ్రామంలో మహిళలు తనపై ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి తనయుడు కిషోర్ ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పారావు, జక్కంపూడి శేఖర్, జక్కంపూడి రమేష్, డాక్టర్ రామకృష్ణ, అలీబాబా, బత్తుల రామదాసు, పులవాల శ్రీను, సామినేని వాణి తదితరులు పాల్గొన్నారు. తల్లాడలో నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, బొడ్డు రామలక్ష్మణ్, మొక్కా బసవయ్య, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతికి నివాళులర్పించిన మట్టా దయానంద్



*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి చెందిన ఇజ్జగాని సత్యవతి మృతిచెందగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారి పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్ధిని అలంకరణతో అమ్మవారు దర్శనం



*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

దసరాను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో గల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల కోలాటానికి 500 మంది పాల్గొనగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రాగమయిను భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపాడు సొసైటి వైస్ చైర్మన్‌గా పి. రమేష్ - డైరెక్టర్‌గా శైలజ



*తల్లాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ వైస్ చైర్మన్‌గా పొనుగుమాటి రమేష్, డైరెక్టర్‌గా పాశంగులపాటి శైలజలను ఎన్నుకున్నారు. ఇటీవల సొసైటీ చైర్మన్‌గా వైస్ చైర్మన్‌గా ఉన్న తూము వీరభద్రరావు ఎంపిక కాగా, అప్పటినుండి వైస్‌చైర్మన్‌తో పాటు ఓ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉండగా శుక్రవారం సొసైటీ పాలకవర్గంతో పాటు నాయకులు, 12 మంది డైరెక్టర్లు సమావేశమై వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శైలజ పాశంగులపాటి లక్ష్మీనారాయణ సతీమణి. రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కొమ్మినేని ప్రభాకరరావు, డైరెక్టర్లు అనుమోలు బుద్ధిసాగర్, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, పోట్రు శ్రీను, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన రమేష్, శైలజలను పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## అమ్మవారికి మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు




*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ పంచాయితీలో దేవి నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, దిరిశాల నరసింహారావు, పోట్రు సత్యం, ఎస్‌కె. ఉస్మాన్, తురాబ్ అలీ, పెద్దబోయిన శ్రీనివాసరావు, కెవి. చెన్నూరు, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధువు రతన్‌టాటాకి శ్రద్ధాంజలి ఘటించిన వస్త్ర వర్తక సంఘం

*నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణ బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రజా బంధువు రతన్‌టాటాకి అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా అంటేనే ట్రస్ట్, విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం ఆత్మీయత అని నిరూపిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం, దేశం సంకట స్థితిలో ఉన్నప్పుడు అన్ని మరిచి ఆపన్న హస్తాన్ని అందించే అచంచల దేశభక్తుడు. తన పేరులో మాత్రమే రత్నం కాదు తానే ఓ మేలి రత్నం. రోజు శాశ్వతంగా నిజమైన రత్నాన్ని మనం కోల్పోయాము. భారతదేశము ఎప్పటికి మర్చిపోలేని దిగ్గజం రతన్‌టాటా అన్నారు. పేద మధ్యతరతి వాళ్ల కష్టాలను దూరం చేయడమే వ్యాపారమని, ఆదాయం కంటే ఆత్మ సంతృప్తి గొప్పదని నమ్మే మంచి మనసుతో కొట్లాడి భారతీయుల హృదయాలను దోచుకొని గొప్ప లాభాన్ని సంపాదించి ఆ భగవంతుడే ఆశర్చర్యపోయే ప్రేమాభిమానాల మూటలు వెంటబెట్టుకొని వెళ్లిన సిసలైన భారతరత్నం టాటా అని అన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన నాయకులు



*తల్లాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

తల్లాడకు చెందిన తమ్మిశెట్టి కృష్ణ, స్వప్న దంపతుల కుమార్తె అక్షయ శ్రీవల్లి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల కాంగ్రెస్, బీజేపీ నాయకులు సన్మానించారు. అక్షయ సాధారణ కుటుంబంలో జన్మించి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు రాయల రాము శ్రీవల్లి ఇంటికి వెళ్ళి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. అలాగే బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, చల్లా నాగులు, గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వర రావు, చల్లా నరేష్, పెరిక కిరణ్, రాయల రమేష్, తమ్మిశెట్టి కృష్ణ, నాగరాజు, అయినాల నరసింహారావులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికై సమీక్ష

*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*




కల్లూరు ఎంపిడిఓ కార్యాలయం తహశీల్దార్ పులి సాంబశివుడు ఆధ్వర్యంలో నవంబర్ నెలలో ప్రారంభించే ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శుక్రవారం ఏఓ, ఎఈఓలు, ఐకెపి, సొసైటీ సీఈఒలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని సొసైటీలు, ఐకెపిల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాల నిర్వహణ ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏఈ రూప, సీఈఓలు పాల్గొన్నారు. సన్నాలకు బోనస్ రూ. 500, ఆంధ్రా నుంచి ధాన్యం రాకుండా చేయాలని, ప్రత్యేకంగా నిఘా ఉంచాలని, రైతు వేదికలలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని ఎఈఓలను, సీఈఓలను, ఐకెపి సీసీలను తహశీల్దార్ కోరారు.

## ప్రజల సంక్షేమానికి సింగరేణి అధిక నిధులు కేటాయించాలి

### సింగరేణి ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయండి

### సింగరేణిని నమ్ముకున్న లారీ ఓనర్లకు బొగ్గు లోడింగ్ కల్పించండి

### సింగరేణి ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయండి

### ఉజ్వల సింగరేణి ... ఉద్యోగుల పాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే




__సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:__

తెలంగాణా రాష్ట్రంలోనే ఈ ఏడాది 70 మిలియన్ల టన్నుల ఉత్పత్తి అవుతుండగా, అందులో సత్తుపల్లి నుండి ఎక్కువుగా 14మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్న దృష్ట్యా ఈ ప్రాంత ప్రజల సంక్షేమానికి సింగరేణి అత్యధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కోరారు. సత్తుపల్లిలో జేవీఆర్ ఓసి ప్రాజెక్టు ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన " ఉజ్వల సింగరేణి ... ఉద్యోగుల పాత్ర " అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆమె మాట్లాడుతూ సింగరేణిలో వచ్చేటువంటి లాభాల్లో 33శాతం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇవ్వడం జరిగిందని, ప్రతి కార్మికుడికి దసరా కానుకగా ఒకొక్క కార్మికుడిడి రూ. 1. 50 నుండి రూ. 2 లక్షల వరకు కూడా అందుకున్న వారు ఉన్నారని , అదే విధంగా ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా ఒకొక్కరికి రూ. 5 వేలు చొప్పున లాభాల వాటాలను బోనస్‌గా అందించిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. గత 20 సంవత్సరాలుగా సింగరేణి ఓపెన్ కాస్టు గని వల్ల ఇబ్బంది పడుతున్నటువంటి కిస్టారం, వెంగళరావు నగర్, జలగం నగర్, ఎ న్టీఆర్ నగర్, రేజర్ల, గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. కిష్టారం ఓసీలోని బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావంగా ఎస్సీ, బీసీ కాలనీలో దాదాపు 200 నుండి 300 ఇళ్ల వరకు దెబ్బతిన్నాయని వాటి స్థానే పక్కా గృహాలు నిర్మించాలని అదే విధంగా వెంగళరావు నగర్, జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్, ప్రాంతాల్లోని దెబ్బతిన్న ఇళ్లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలని డా.దయానంద్ కోరారు. అదే విధంగా సింగరేణి ద్వారా డిఎం ఎఫ్‌టి నిధులన్నీ మా ప్రాంతానికే కేటాయించాలని రేజర్ల, కిష్టారం గ్రామాల్లో సింగరేణి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నటువంటి ఈ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కాలుష్య నివారణకు వివిధ రకాల మొక్కలు నాటేందుకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చాలని సిఎండి బలరామ్ నాయక్‌ను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు డా. మట్టా దయానంద్ కోరారు. అదే విధంగా ఈ ప్రాంతాల్లో సింగరేణి వస్తే మా బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయని ఆశించి భూములు సైతం త్యాగాలు చేసి సింగరేణికి అప్పగించి బ్యాంకుల్లో రుణాల ద్వారా లారీలు కొనుక్కొని బొగ్గు రవాణా కోసం ఎదురు చూస్తున్నటువంటి లారీ యజనుమాలకు బొగ్గు లోడింగ్ ఇవ్వక పోవడంతో నెల,నెలా ఈఎంఐలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే రాఘమయి దంపతులు అన్నారు. సింగరేణి బొగ్గు లోడింగ్ ఇస్తుందనే ఆశతో 700 లారీలు కొనుక్కున్న యజమానులకు అతి తక్కువ లోడింగ్‌లు ఇవ్వడం వ ల్ల యజమానులు నిరాశకు గురవుతున్నారని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి బొగ్గు లోడింగ్‌లు ఇచ్చి లారీ యజమానులను ఆదుకోవాలని సిఎండి బలరామ్ నాయక్‌ను ఎమ్మెల్యే రాఘమయి దంపతులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఆర్. రఘురామ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరామ్ నాయక్, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు ఎంవి. నర్సింహారావు, ఎంవిఆర్ ప్రహ్లాద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఏఐటియుసి నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు, సింగరేణి ఉద్యోగులు, కార్మికులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఐడీవోసీలో సహాయ ఉపకరణాల కోసం దివ్యాంగుల ఎంపిక శిబిరం



__కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:__

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో జిల్లాలో నాలుగు రోజుల దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి రోజు ఐడీవోసీ ఆవరణలో దివ్యాంగుల సహాయ



ఉపకరణాల ఎంపిక శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 178 మంది, గుండాల, అశ్వారావుపేట, భద్రాచలం, పాల్వంచలో జరిగిన శిబిరాల్లో మొత్తం 447 మంది దివ్యాంగులను బ్యాటరీ ట్రైసైకిళ్లు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు, కృత్రిమ అవయవాలు, చంక కర్రలు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సహాయ ఉపకరణాలు ఆలింకో నుంచి అందిన వెంటనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలింకో సిబ్బంది రష్మి రంజాన్ శెట్టి, అబిషేక్ ద్వివేది, వరప్రసాద్; నాగేశ్వరరావు, నరేష్, ప్రవీణ్, రూప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.,

## కిష్టారం ఓసీలో నవరాత్రి ఉత్సవాలు



__రుద్రంపూర్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:__

సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసీలో దేవీ నవరాత్రులలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని పూజలు చేశారు. దేవీ నవరాత్రులు సందర్భంగా మహా అన్నదానం చేశారు. అన్ని గనుల్లో, డిపార్ట్‌మెంట్‌లలో అమ్మవారి ఆలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు, భట్టి విక్రమార్క, తీగల క్రాంతికుమార్, బాలాజీ, రామారావు, కాసర్ల సమ్మయ్య, నాగేశ్వరరావు, దొంతిమల్ల శ్రీనివాస్, అశోక్‌లు పాల్గొన్నారు.,

## తపాల శాఖ పథకాలపై అవగాహన

__నల్లబెల్లి, , ప్రభాతవార్త__

గ్రామీణ ప్రాంత ప్రజలు తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల ఉపవిభాగం సహాయక పర్యవేక్షకుడు(ఏఎస్‌పి) అనంత రామ్‌నాయక్ అన్నారు. రంగాపురం గ్రామంలో నల్లబెల్లి తపాలా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తపాలా శాఖ పేద,మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.బ్యాంకుల కంటే తపాలా శాఖ అధిక సేవలను అందిస్తోందని వివరించారు. రూ.550తో పదిలక్షలు,750లతో 15లక్షల జనరల్ ఇన్సూరెన్స్ స్కీంలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.గ్రామీణ తపాలా జీవితభీమా, సుకన్య ఖాతా, సేవింగ్ ఖాతా,రికరింగ్ డిపాజిట్ ఖాతా మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్‌పియంయస్.అనిల్, రంగాపురం బిపియం.ఇ.బాబు, ఈ ప్రాంత యంఓయస్ జగదీశ్వర్, బిపియం, ఎబిపియంలు, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పోడు భూముల పట్టాలు మంజూరుకు కృషిచేసిన ఐఎఎస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఊకే రవి



__ములకలపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:__

పోడు భూములకు పట్టాలు మంజూరు చేయుటకు కృషిచేసిన ఐఎఎస్ అధికారులకు ఆదివాసీ సేన నాయకులు ఊకే రవి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం మండలంలో చౌటిగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములకలపల్లి మండలంలోని గట్టుగూడెం, మంగలిగుట్ట, చౌటిగూడెం, దమ్మపేటలోని మొండివర్రె, దురదపాడు, గండుగులపల్లిలో కొందమందికి ఇలా 1500ల మందికి అటవీ భూముల హక్కులు మంజూరు చేయుటకు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ జడ్ చోంగ్తుమేడమ్, అప్పటి కలెక్టర్ అనుదీప్, ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ కృషిచేశారని వారి మేలు ఎప్పటికి మరువలేనివని అన్నారు. నేడు హక్కులు మంజూరి అయ్యాయంటే వారి పాత్ర ముఖ్యమని అన్నారు. పై గ్రామాల వారికి పోడు హక్కులు మంజూరి కాలేదని అధికారులను కలిసిన నేపథ్యంలో గత ఏడాది జూలైలో డిఎల్సీ జిల్లా స్థాయి కమిటీ అధికారులు కూర్చొని హక్కులు నిర్ధారించి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి బ్రోకర్‌లు లేకుండా నేరుగా ఎవరైతే పట్టాదారుడు, హక్కు దారుడు ఉన్నారో వారికి మాత్రమే ఇస్తున్నామని ఐటిడిఎ పిఓ తెలియజేశారని అన్నారు. ఇప్పుడు కూడా ఎప్పుడో చట్ట ప్రకారం మంజూరి అయిన వాటి విషయంలో రాజకీయం చేయాలని చూశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన నాయకులు సోడె శ్రీను, వగ్గెల వెంకటేశ్వర్లు, సోందెం సుమన్ బాబు, కురసం బాబూరావు, కణితి వెంకటేష్, శివ, సహదేవుడు, కీసరి నాగేశ్వరావు, లక్ష్మడు, ప్రేమ్‌కుమార్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో అన్నదానం

__కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:__



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తొలుత అమ్మవారికి భక్తులు,గ్రామస్తులు,ఉత్సవ కమిటి సభ్యులు సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మికవాతావరణం సంతరించుకుంది.ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాటోత్ జాయిలూసీ, మహిళలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు బోధన



**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**రూ.657కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన**

**క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పన**

**విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత**

**ఖమ్మం రూరల్ మండల పొన్నెకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని పాలేరు నియోజకవర్గంలోని ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్య,వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. విద్య పట్ల గడిచిన 10నెలలకాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశ్యంతో చేసిన పనిని గమనించాలన్నారు. రూ.657కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేశామన్నారు. గడిచిన 10ఏళ్లలో పెండింగ్‌లో ఉన్న 22వేల టీచర్ల పదోన్నతులు, 34వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డిఎస్సీ ద్వారా 11వేల 6పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 ఓట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని, భవిష్యత్తులో ప్రతి ఆసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్, పుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 2750 నుంచి 3వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్టు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్తలో ఉంటాయని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికి విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్‌గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి పోర్త్ సిటీలో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐలను టాటా కంపెనీతో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్థులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందన్నారు. జాతీయ విద్యా కమీషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజు పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్‌కు సూచించారు.



విద్యార్థులు చాలా మంది ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చదువుకునేందకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదన్నారు. మనం నిర్మించే పాఠశాలలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాకు ఈరోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, ఏకులం,ఏ వర్గం వారైన మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా 3వేలకు పైగా విద్యార్థులు విద్యఅభ్యసిస్తారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, అర్అండ్‌బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్‌బాబు, ఖమ్మం రూరల్ మండలం తహశీల్దార్ రాంప్రసాద్,అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్తంభాద్రి కొండపై విజయదశమి వేడుకలు

**- ఉత్సవాలకు ముస్తాబైన జమ్మి బండ పారువేట స్థలం**

**-నేడు రావణాసుర దహనం**

*ఖమ్మం కల్చరల్,అక్టోబర్11 ప్రభాతవార్త:*

ఆశ్వయుజ శుద్ధ దశమి శనివారం దసరా పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన దసరా ఉత్సవం ప్రత్యేకమైంది. ఈ ఉత్సవాలకు జిల్లాలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. జిల్లా కేంద్రంలోని లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. దసరా రోజున సతీసమేతడైన స్తంభాద్రి నర్సింహస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం చేసే శమీ పూజకు ఎంతో ప్రత్యేకత ఉంది. దసరా ఉత్సవాలకు హైందవ ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఖమ్మం, భద్రాచలం,కొత్తగూడెం, పాల్వంచ,ఇల్లందు,సత్తుపల్లి మణుగూరు,మధిర నగరాలతో పాటు వాడవాడలా దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

**శ్రీదుర్గాదేవిగా అమ్మవారి దర్శనం..**

శ్రీస్తంభాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం భక్తబృందం ఆధ్వర్యంలో గత 29 నుంచి జమ్మిబండ పారువేట స్థలంలో ప్రత్యేక వేదికపై నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విజయదశమి పర్వదినాన మహిషాసురుమర్థినిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ స్థలంలో శ్రీ స్తంభాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకునేందుకు గల ప్రత్యేక వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జమ్మిబండ విద్యుత్‌దీపాలు, రంగులతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. జాతరను తలపించే విధంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఇక్కడి స్వామి, అమ్మవారిని దర్శించుకుని, శమీపూజ చేయనున్నారు. ఈ పండుగ నాడు జమ్మిబండ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతుంది. జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, అధిక స ంఖ్యలో భక్తులు నేడు జమ్మిబండ వద్ద జరుగు దసరా ఉత్సవంలో పాల్గొననున్నారు.

**స్తంభాద్రి ఆలయం ముస్తాబు....**

జిల్లాలోఎంతో ప్రసిద్ధికెక్కిన నగరంలోని స్తంభాద్రి ఆలయం దసరా ఉత్సవాలకు సుందరంగా ముస్తాబయింది. క్రీ.శ 591లో వెల్మారెడ్డి రాజులు స్తంభాద్రి లక్ష్మినర్సింహస్వామి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతియేట ఇక్కడ దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. గుట్టపై వెలసిన లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఇక్కడ పండగ నాడు బారులు తీరుతారు. గుట్టపై వెలసిన స్వామి వారిని దర్శించుకోవటానికి వీలుకాని నేపథ్యంలో ప్రత్యామ్నాయ వేదికగా జమ్మిబండను ఎంచుకున్నారు. స్వామి వారి పారువేట స్థలం జమ్మిబండను సందర్శిస్తే స్వామి వారిని దర్శించుకున్నట్లేనని భక్తులు భావిస్తారు. ప్రతియేటా దసరా రోజున జమ్మిబండను సందర్శించుకోవటానికి భక్తులు బారులుదీరుతారు. జమ్మిబండను పారువేట స్థలంగా పేర్కొని నిర్మించిన కల్యాణ మండపంలోని స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే ఇదే రోజు శమీపూజ చేయడం అనవాయితీగా వస్తుంది.

**నేడు రావణాసుర దహనం**

దసరా సందర్భంగా స్థానిక జమ్మిబండ వద్ద 'రావణాసుర వధ' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షులు వినోద్‌లాహోటి శుక్రవారం నాడిక్కడ తెలిపారు. విజయదశమి రోజున నగరంలోని జమ్మిబండపై 45అడుగుల రావణాసుర విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్య అతిథులతో దహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.









